ఘనంగా మహాపడిపూజ

రాంనగర్, నవంబర్ 27 (టీ న్యూస్): రాంనగర్ రామాలయం వీధిలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజకు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గురస్వామి రమణ చారి నేతృత్వంలో జరిపిన ఈ పూజకు దామోదర్ భజన మండలి వారు ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంత చుట్టుపక్కల అయ్యప్ప భక్తులు పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక భజన, పాటలతో ఈ ప్రాంతం దద్దరిల్లింది. ఈ సందర్భంగా గురుస్వామి రమణ చారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప పూజ కార్యక్రమాన్ని తాము ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.

రజకుల సమస్యలను పరిష్కరించాలి

గాంధీనగర్, నవంబర్ 27 (టీ న్యూస్): రజకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిసెంబర్ 5న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో ్చర్చడానికి తక్ష మే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆశోక్‌నగర్‌లో విలేఖర్లతో మాట్లాడుతూ 2004 ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విస్మరించిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రజకులు ఉన్నారని, వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. దేశంలోని 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని అదే తరహాలో ఇక్కడ కూడ అమలు చేయాలని కోరారు.

పేదలకు చేతనైన సహాయం చేయాలి

ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కల్పనాయాదవ్

రాంనగర్, నవంబర్ 27 (టీ న్యూస్): :పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాన్ని అందించాలని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆర్.కల్పనాయాదవ్ కోరారు. రాంనగర్ డివిజన్‌లో ఆజార్ గల్లీలో నవజ్యోతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను కార్పొరేటర్ కల్పనాయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ప్రజలు డబ్బులు లేక వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. ఇలాంటి వారిని ప్రజలు గుర్తించి ప్రభుత్వ వైద్యం అందించేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నర్సయ్య, నవజ్యోతి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యం బాల్ రాజ్‌గౌడ్, కటుకం సదానంద్, కె.మహేష్, ఎస్. కమలాకర్‌రెడ్డి, ఎం.శ్రీధర్‌గౌడ్, ఎం నర్సింగ్ ముదిరాజ్,ఎం. గంగాధర్, జేఏసీ నాయకులు ముదిగొండ మురళి, తెలంగాణ వీరాస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గుడిని సందర్శించిన జైళ్ల శాఖ డైరెక్టర్

జైల్ శాఖ డైరెక్టర్ గోపీనాథ్‌ను సన్మానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రాంనగర్,నవంబర్ 27 (టీ న్యూస్): :రాంనగర్‌లోని హ్మంగారి దేవాలయాన్ని జైల్ శాఖ డైరెక్టర్ గోపీనాథ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం నాడు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ముందుకు పోవాలని సూచించారు. దేవ భక్తితో పేద ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆలయాభివృద్ధికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దామోదర్,నర్సింగ్‌రావు, ఉమారాణి, ధనలక్ష్మి, ఇందిర రాజీ తదితరులు పాల్గొన్నారు. గోపీనాథ్‌ను ఘనంగా సన్మానించారు.

నాన్ ఓవన్ బ్యాగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా నరేష్

గాంధీనగర్,నవంబర్ 27 (టీ న్యూస్): ప్లాస్టిక్ బ్యాగ్‌లను అరికట్టడలో జేహెచ్ఎంసీ, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాన్ ఓవన్ బ్యాగ్ మ్యానిఫాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముతా నరేష్ ఆరోపించారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షునిగా ఏ గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను అరికడతామని ఎంతో ఆర్భాటం చేసిన ప్రభుత్వం కంపనీ యాజమానులతో కుమ్మక్కైందన్నారు. నాన్ ఓవన్‌బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రొత్సహించి పర్యవరణాన్ని పరిరక్షించాలని కోరారు.

కిమ్స్ వైద్యుడు శరత్‌చంద్రమౌళికి సన్మానం

త్యాగరాయగానసభ,నవంబర్ 27 (టీ న్యూస్): రంగస్థల కళాకారుడు కె.రామన్ స్మారకంగా 60 నెలలుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తునన్న 'అమృత వర్షిణి' కల్చరల్ అసోసియేషన్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులు ఆర్.వి.రమణమూర్తి అభినందించారు. ఆదివారం త్యాగరాయగానసభలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన గాయనీ గాయకులు నేడు వెలికితీస్తున్నారని కొత్త తరం సాంస్కృతిక రంగం వైపుకు రావడం అభినందనీయమన్నారు. సమాజంలో మంచి పెరగాలంటే సాంస్కృతిక చైతన్యం రావాలన్నారు. నగరంలోని విస్తృతంగా ఉన్న సాంస్కృతిక వేదికలు నూతన కళాకారుల్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం సైతం కళలు, సాహిత్యాన్ని ఆదరించాలని కోరారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషన్ డాక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ కె.రామన్ చనిపోయి అప్పుడే ఆరేళ్ళు అయ్యిందంటే ఆశ్చర్యంగా ఉందని మన మధ్యనే ఉన్నట్లుగా అన్పిస్తుందన్నారు. రాగమాధురి, కళావెంకటదీక్షితులు, గమ్మడి గోపాల కృష్ణ, డాక్టర్ కె.మురళీధర్, సినిమా త్రినాధ్‌రావు, పాల్గొన్నారు.

ముగిసిన స్వరపంచమి

త్యాగరాయగానసభ, నవంబర్ 27 (టీ న్యూస్)ఘంటసాల పంచమ స్వర పంచమి పేరుతో ఐదురోజులుగా ఘంటసాలకు స్వర నీరాజనమిస్తున్న టి.శరత్‌చంద్ర గానం ఆదివారం ముగిసింది. ఘంటసాల సంగీత కళాశాల ఆధ్వర్యంలో ఆశోక్‌నగర్‌లోని నగరకేంద్ర గ్రంథాలయంలో జరిగిన ముగింపు సభలో శరత్‌చంద్ర ఆలపించిన సినీగీతాలు అలరించాయి. సత్యసాయి భక్తి గీతాల్ని సైతం విన్పించారు. సినీ పాటలు 'ఊహలు గుసగుసలాడే...' 'ఆకాశవీధిలో అందాల జాబిలి...?, 'ఎన్నళ్ళో వేచిన ఉదయం....' 'శివశంకరీ శివ నందలహరి...' మొదలైన గీతాలు ' భళారే, శరత్ అన్పించాయి. ఘంటసాల కుమార్తె శ్యామల ముఖ్యఅతిథిగా హాజరై శరత్‌చంద్ర ' మధుర సంగీత విభావరి'ని అభినందించారు. విభావరిలో పాల్గొన్న గాయనీగాయకులు ఎస్.గోవింద్, నవీన్, నితీష్‌పాయి, నారాయణ, లలిత, రాగరేఖ, అనురాధ, సహిత, ఈ కార్యక్రమంలో శంకర్, అశ్వనీ సుబ్బారావు, ఎస్.వి.రామిరెడ్డి, వి.రమాదేవి, డాక్టర్ ఎం.కె.రాము, పాల్గొన్నారు.

జేఎల్ఎన్ వ్యాసాలుగా రావడం

అభినందనీయం

త్యాగరాయగానసభ, నవంబర్ 27 (టీ న్యూస్): కూచిపూడి నాట్యం, సంగీతం, జ్యోతిష్యం మూడింటి సమన్వయం బిఎల్ఎన్ వ్యాసాలుగా రావడం అభినందనీయమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సీవీఎల్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అభినందన – త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో భగవంతుల లక్ష్మీ నరసింహం రాసిన బిఎల్ఎన్ వ్యాసాలు పుస్తక పరిచయ సభ జరిగింది. బిఎల్ఎన్ కూచిపూడి నాట్యాచార్యులు నాట్య కళను లయవిన్యాసాలను ఉగ్గుపాలతో ఆయన క్షుణంగా అభ్యసించారు. ఈయన మృదంగ, ఘటం విద్వాంసులు, ఐటీఓల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేశారు. ఈ వ్యాసాలు పరిశోధకులకు కరదీపికగా ఉపయోగపడ్తాయని డాక్టర్ సీవీఎల్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రచయిత బిఎల్ఎన్ చేసిన ఈ అపూర్వ కృషిని సుబ్రహ్మణం అభినందించారు. ఏసీపీ శాస్త్రి మాట్లాడుతూ బిఎల్ఎన్ సుదీర్ఘమైన కళాజీవితం సింహవలోకనమే ఈ వ్యాసాలని పేర్కొన్నారు. బి.సీతారాం మాట్లాడుతూ నేటి యువతరం పరిశోధకులకు ఈ పుస్తకం ఓ వరమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జొన్నల గడ్డ హేమలత మాట్లాడుతూ ఈ వ్యాసాలు ప్రజలకు వారి జీవితాల సాఫల్యతకు దిక్సూచిగా ఉన్నాయని పేర్కొన్నారు. సభకు డాక్టర్ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగవతం వెంకట సీతారామాంజనేయశాస్త్రి, బి.కుటుంబరావు, డాక్టర్ శ్రీదేవి, కళావెంకట దీక్షితులు ఐ.భవాని, పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

కవాడిగూడ నవంబర్ 27 (టీ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవిత కాలం పాటు అలుపెరగని సుదీర్ఘ పోరాటం నడిపిన తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్‌బాండ్ పై ప్రతిష్ఠించాలని, జయశంకర్ స్వగ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణులైన కొత్తపల్లి వీరబ్రహ్మం, ఓదెల సత్యనారాయణ, ఓదెల సతీష్‌కుమార్, కంటోజు విజయ్ కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రాంతీయ విశ్వబ్రాణుల (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రెండురోజుల నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలం అక్కం పేట గ్రామానికి చెందిన విశ్వబ్రహ్మజులు వందమందికి పైగా ఇందిరాపార్కకు చేరుకొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రానే తెలంగాణ ప్రజల కష్టాలు తిరుతాయన్ని " జయ శంకర్ ప్రతి రోజు చేప్పేవారన్నారు. మన ప్రాంతంలో పోడుకీకి ఏవిధంగా గురవుతుందో సాక్షాలతో ప్రజలకు వివరించిన మహనుబావుడన్నారు. తుదిశ్వాస వరకు తెలంగాణ కోసమే పోరాడిన ప్రోఫెసర్ జయశంకర్ విగ్రహన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించాలని అందుకు విశ్వకర్మలంతా ఐక్యంగా కదలి రావాలని వారు పిలుపునిచ్చారు

పట్టుదల ఉంటే ఎ రంగంలోనైనా రాణించవచ్చు

ప్రొఫెసర్ ఆచార్య కొలకటూరి ఇనాక్

పద్మజారాజీని సన్మానిస్తున్న దృశ్యం

కాకినియం ఆధ్వర్యంలో డాక్టర్. ఈడ్డుగంటి పద్మజారాజీకి జాతీయ అవార్డు వచిన సందర్భంగా ఆత్మీయ అభినందన సత్కరం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నా ఇనాక్ మాట్లాడుతూ డాక్టర్ పద్మజారాజీ రచయిత్రగా, వక్తగా, విద్వచేత్తగా రాజీస్తూ మహిళాలోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కీర్తించారు. డాక్టర్ పద్మజారాజీని ఇనాక్, డాక్టర్ సాంబశివరావులు ఘనంగా సత్కరించారు. విద్యా పూర్తిమ బిరుదు ప్రధనం చేశారు. ఈ కార్యక్రమంలో న్యూమారలజిస్ట్ ఫైవ జ్ఞానశర్మ, జంటనగరాల ప్రముఖ సాంస్కృతికి సంస్థల సారధులు రాజ్యలక్ష్మి, వి.వి.ఆర్ ఆరాధన వెంకట్ రెడ్డి, కాపర్తి ప్రకాశ్, కృష్ణ, బీఆర్.వెంకట రమణ, రఘుశ్రీ, ఎ. సురేందర్ పాల్గొన్నారు.

వివేకానంద కళాశాలలో స్కిల్స్‌పై సదస్సు

సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

రాంనగర్, నవంబర్ 27 (టీ న్యూస్): వివేకానంద ప్రభుత్వ కళాశాల లో జేకేసీ,ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్యూ స్కిల్స్, రెజ్యూ మెాటింగ్ అనే అంశం మీద సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ మానవవనరుల విభాగం నుండి వచ్చిన హెచ్ఆర్ మేనేజరులు సదస్సులో సరళమైన మెళుకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఏ,బీఎస్సీ బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ఉపయోగకరమైన విషయాలను తెలుకున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని మాక్ ఇంటర్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె దివాకరచారి, ఇంగ్లీష్ అధ్యపకురులు బాలత్రివురాసుందరి, స్టాఫ్ కార్యదర్శి జె.కృష్ణ కుమార్, ఎస్.శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.